# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక

# సూర్య



♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

శనివారం 09
మార్చి 2024 , పేజీలు 7


## స్మార్ట్ ఫార్ములాతో ద్విచక్ర వాహనాన్ని హెల్మెట్‌కు అనుసంధానించడం అభినందనీయం

### - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



**మంచిర్యాల ప్రతినిధి,మార్చి 08, సూర్య మేజర్ న్యూస్ :**

స్మార్ట్ ఫార్ములాతో ద్విచక్ర వాహనాన్ని హెల్మెట్‌కు అనుసంధానించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం వల్ల జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని "స్మార్ట్ హెల్మెట్" ని తయారు చేసిన మంచిర్యాల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న వెన్నంపల్లి సిద్ధాంత్ సాయిని జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ అభినందించారు. హెల్మెట్ లేకుండా వాహనం నడపడం ద్వారా ప్రమాదాలు జరిగినప్పుడు కలిగే నష్టాన్ని తగ్గించేందుకు హెల్మెట్ లేనిదే వాహనం స్టార్ట్ కాకుండా ద్విచక్ర వాహన చోదకులను ప్రమాదాల బారి నుండి కాపాడాలనే ఉద్దేశంతో స్మార్ట్ హెల్మెట్‌ను తయారు చేశాడని తెలిపారు. స్మార్ట్ హెల్మెట్ తలకు ధరించకపోతే ద్విచక్రవాహనం స్టార్ట్ కాకుండా వాహనానికి హెల్మెట్ సెన్సార్‌ని అనుసంధానం చేసామని విద్యార్థి సిద్ధాంత సాయి వివరించాడు. రోడ్డు ప్రమాదంలో వ్యక్తి నష్టపోవడమే కాకుండా అతని మీద ఆధారపడిన కుటుంబ సభ్యులు కూడా ఎంతో నష్టపోతున్నారని, ఈ నేపథ్యంలో స్మార్ట్ హెల్మెట్ ఒక మంచి ఆలోచన అని అన్నారు.

### అంజనీ పుత్ర ఆధ్వర్యంలో

## భక్తులకు మజ్జిగ పంపిణీ

**జైపూర్, మార్చి 8, సూర్య మేజర్ న్యూస్.**

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని అంజనీ పుత్ర సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం వేలాల లోని గట్టుమల్లన్న స్వామి సన్నిధిలో దైవ దర్శనానికి విచ్చేసిన భక్తులకు అంజనీ పుత్ర సంస్థ ఆధ్వర్యంలో సుమారు ఐదు వేల పై చిలుకు జన సంద్రోహానికి మజ్జిగ పంపిణీ నిర్వహించారు. అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల



శ్రీధర్, ఎండీ పిల్లి రవి ముఖ్య అతిథిలుగా పాల్గొని మండుతున్న వేడిలో భక్తులకు ఉపశమనం కలిగించేందుకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ మహా శివరాత్రి పర్వదినాన పరమ శివుని కృపా కరుణా కటాక్షం ప్రతి ఒక్కరికీ మంచి జరగాలని, రైతులు పాడిపంటలు కలిగి విరాసిల్లాలని పేర్కొన్నారు. అనంతరం వేలాల గట్టు మల్లన్న స్వామిని దర్శించుకుని శివలింగానికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంజని పుత్ర సంస్థ ఎగ్జిక్యూటవ్ డైరెక్టర్ లు కిషన్, సంతోష్, డైరెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు

## శంభో శివ శంభో

### - గోదావరి తీరంలో గంగ స్నానాలు.

### - భక్తులతో కిటకిటలాడిన గోదావరి ప్రాంతం

**లక్షెట్టిపేట,మార్చి08,సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలోని గోదావరి తీరంలో మహాశివరాత్రి వేడుకలు, భక్తులతో రహదారులు రద్దీగా మారాయి. మహాశివరాత్రి హిందువులు ఆచరించే ఒక ముఖ్యమైన పండగ. ఇది శివ, పార్వతుల వివాహం జరిగిన రోజు. ఈ రోజు రాత్రి శివుడు తాండవం చేసే రోజు. హిందువుల క్యాలెండరులో ప్రతి నెలలో వచ్చే శివరాత్రిని మాస శివరాత్రి అంటారు. కానీ శీతాకాలం చివర్లో వేసవి కాలం ముందు వచ్చే మాఘ మాసంలో ఫిబ్రవరి, లేదా మార్చి వచ్చే 13 లేదా 14 వ రోజుని మహాశివరాత్రి అంటారు. ఈ పండుగ రోజున గోదావరి పుణ్యస్నానాలు ఆచరించి కుటుంబం మొత్తం కలిసి పూజలు చేస్తారు. పుణ్య స్థానానికి వెళ్లిన భక్తులకు స్వచ్ఛంద సంస్థలు అల్పాహారం , నీరు అందిస్తారు. అక్కడ ఏర్పాటు చేసిన చిరు వ్యాపారుల దగ్గర బొమ్మలు, ఆటవస్తులు కొనుగోలు చేస్తారు. ఈ పండగ సంవత్సరంలో ఒక్క రోజే ఆచరిస్తారు. భక్తులతో, శివసత్తులతో గోదావరి ప్రాంతమంతా ఒక పండగ వాతావరణం ఏర్పడుతుంది. ఈ శివరాత్రికి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రభుత్వం ద్వారా భద్రత ఏర్పాట్లు చేస్తారు. ఈరోజు శివ పూజ చేయడం ద్వారా కుటుంబానికి ఆయురారోగ్యాలు సుఖశాంతులతో శివపార్వతులు కుటుంబాన్ని కాపాడుతారని హిందువుల యొక్క నమ్మకం.



## ఉద్యోగ బాధ్యతలు చేపట్టబోతున్న వారికి శుభాకాంక్షలు తెలిపిన ఏఐటీయూసీ నాయకులు

**మందమర్రి టౌన్, మార్చి 8, సూర్య మేజర్ న్యూస్.**

గనులు వృత్తి శిక్షణ కేంద్రంలో సింగరేణి ఆధ్వర్యంలో క్లారికల్ విధులు పట్ల శిక్షణ ముగించుకుని నూతనంగా జూనియర్ అసిస్టెంట్స్‌గా గనులలో, ఆయా శాఖలలో ఉద్యోగ బాధ్యతలు చేపట్టబోతున్న వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఏఐటీయూసీ నాయకులు. శుక్రవారం ఎంవిటిసి శిక్షణ కేంద్రంలో మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ 11 మెన్ కమిటీ చర్చల ప్రతినిధి సలేంద్ర సత్యనారాయణ, సెంట్రల్ సెక్రటరీ అక్బర్ అలీ, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, ఆర్ కె పి బ్రాంచ్ సెక్రటరీ అరకొండ ఆంజనేయులు, బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ కంది శ్రీనివాస్, ఆర్కేపీ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ ఇప్పకాయల లింగయ్య, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు క్లారికల్ ఇంచార్జి గుంట మనోహర్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ ప్రేమ్ లాల్, సాదుల సంపత్, గడ్డం సంతోష్, మహీందర్, భూక్యా తిరుపతి, రాజు, జట్టుత తిరుపతి, సత్యంలు నూతనంగా విధులు చేపట్టబోతున్న వారిని ఏఐటీయూసీ నాయకులు కలిసి క్లారికల్ ఇంచార్జిస్ ఉద్యోగ పరమైన విధి విధానాలను తెలియపరిచి శుభాకాంక్షలు తెలియజేశారు.



శుభాకాంక్షలు తెలుపుతున్న ఏఐటీయూసీ నాయకులు.

### మహా శివరాత్రి సందర్భంగా

## శివాలయంలో భక్తుల సందడి

**రామకృష్ణాపూర్, మార్చి 08, సూర్య మేజర్ న్యూస్.**

మహాశివరాత్రి పర్వదినాను పురస్కరించుకుని శుక్రవారం ఉదయం ఐదు గంటల నుండే రామకృష్ణాపూర్ పట్టణంలో గల వివిధ శివాలయాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఇందులో భాగంగా భక్తులు రోజంతా ఉపవాసాలు ఉండి రాత్రంతా శివనామస్మరణతో జాగారాలు చేస్తూ భజనలు చేస్తూ భక్తి పారవశ్యంలో గడుపుతారు.



సూర్య



# ప్రజాసేవే మా లక్ష్యం... టైగర్ గ్రూప్ వెల్ఫేర్ అసోసియేషన్



**తలమడుగు,మార్చి08,సూర్య మేజర్ న్యూస్ :**
అదిలాబాద్ జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేయబడ్డ టైగర్ గ్రూప్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా శివరాత్రి పండగను పురస్కరించుకొని శుక్రవారం రోజు రిమ్స్ ఆసుపత్రిలో అసోసియేషన్ సభ్యులు పళ్ళు ఫలహారాలు మరియు పాలు ఉపవాసం ఉన్న ప్రజలకు అదేవిధంగా రోగులకు అందజేసి ఉదారతను చాటుకున్నారు. టైగర్ గ్రూప్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపాల్ , ఉపాధ్యక్షులు బట్టు మహేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ సంస్థ దేశం యందు పలు సేవా కార్యక్రమాలు మానవసేవే మాధవసేవ అనే దృక్పథంతో కొనసాగుతున్నటువంటి ఈ సంస్థ ఆదిలాబాద్ నందు ఏర్పాటు చేయడం గర్వనీయంగా ఉందన్నారు. ఈ సంస్థ ఆదరణ జైనూర్ ఇంద్రవెల్లి ఇచ్చోడ గుడిహత్నూర్ జైనథ్ తలమడుగు తాంసి ఆదిలాబాద్ టౌన్ పలు యువకులు సేవా దృక్పథంతో ముందుకు వస్తున్నారు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని జాదవ్ గోపాల్.బట్టు మహేష్ ఆత్రం శివ.మావురపు విక్కీ పీటర్. మోహితే ఆకాష్. శేషి.విష్ణు. సురేందర్. సన్నీ పలువురు సేవకులుపాల్గొన్నారు.

# శివ నామస్మరణతో మారు మోగిన శైవ క్షేత్రలు

**- గోదావరిల వద్ద భక్తుల పుణ్య స్నానాలు - భక్తులకి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు**

**ఖానాపూర్,మార్చి08, సూర్య మేజర్ న్యూస్ :**
శివ నామస్మరణతో ఖానాపూర్ పట్టణంతో పాటు మండలంలోని శైవ క్షేత్రలు మారుమోగయి. శుక్రవారం మహా శివరాత్రి కావడంతో ప్రజలు మహా శివరాత్రి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు . ఖానాపూర్ గోదావరి వద్ద గల శ్రీ శివగంగ గౌరీ ఆలయం, మస్కాపూర్ గ్రామ పంచాయతీలోని గంగాయి పేట్ , తర్లపడ్, రంగపెట్, పాత ఏల్లపుర్, దిలావర్పుర్ మరియు తదితర గ్రామాల్లోని



శివాలయాలు ఉదయం నుంచే భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే ఆలయాల ఎదుట భక్తులు బారులు తీరి స్వామివారిని దర్శించుకుని పునీతులయ్యారు. లింగాకార రూపుడైన శివునికి ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. మస్కాపూర్‌లోని రాజ రాజేశ్వర శివ పంచాయతన దేవస్థానమున శివ పార్వతుల కళ్యాణము నిమ్మగడ్డ సందీప్ శర్మ ,అభిషేక్ శర్మ ,నిమ్మగడ్డ వెంకటేశ్ శర్మ, ఆలయ కమిటీ అధ్వర్యంలో కమనీయంగా నిర్వహించారు. ఇందులో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**భక్తుల కొరకు అన్ని రకాల ఏర్పాట్లు...**

శివరాత్రి సందర్భంగా గోదావరి వద్దకు పుణ్య స్నానాల కొరకు వచ్చే భక్తులకి ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా నాయకులు, అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. ఖానాపూర్ లోని గోదావరి వద్ద మహిళలకి, వృద్దిలకి ఎలాంటి ఇబ్బందీ తలెత్తకుండా మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్య నారాయణ అన్ని రకాల ఏర్పాట్లను చేయించారు. మహిళలు బట్టలు మర్చుకునుటకి గదులను సైతం



ఏర్పాటు చేశారు. అదే విధంగా వృద్దులు , చిన్న పిల్లల సౌకర్యార్థం నది తీరంలో వాటర్ షవర్లను ఏర్పాటు చేశారు. గోదావరి వద్ద భక్తుల ఆరోగ్య నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పేంబి అధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని మున్సిపల్ సిబ్బంది అధ్వర్యంలో ఏర్పాటు చేయించరు.

**ఆలయాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు**

శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నియోజక వర్గంలో నీ పలు దేవాలయ వద్ద సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో చిన్నారులు డాన్స్, నాటికలతో అలరించారు. కొన్ని ఆలయాల వద్ద భజన కార్యక్రమన్ని నిర్వహించారు. రాత్రి వేళల్లో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆలయాల వద్ద జాగరణ నిర్వహించారు. వేరు వేరుగా జరిగిన కార్యక్రమలలో ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు, మాజి ఎమ్మెల్యే రేఖ నాయక్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, అధికారులు, ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్య నారాయణ, వైస్ చైర్మన్ కావాలి సంతోష్, దొనికెనీ దయానంద్, జన్నారాపు శంకర్, నాయిని సంతోష్, కంఠం రవి, ఆయా గ్రామాల నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, వైద్య సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శిగా డికొండ జితిన్ బాలాజీ గౌడ్ నియామకం

**రామకృష్ణాపూర్, మార్చి 08, సూర్య మేజర్ న్యూస్.**
రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన డికొండ జితిన్ బాలాజీ గౌడ్ ఎన్ఎస్‌యుఐ మంచిర్యాల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు.ఈ మేరకు నియామక పత్రాన్ని ఎన్ ఎస్ యు ఐ మంచిర్యాల్ జిల్లా అధ్యక్షులు ఆదర్శవర్ధన్ రాజు అందజేశారు, ఈ



సందర్భంగా జతిన్ గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.ఈ అవకాశం కల్పించిన ఎన్ ఎస్‌యుఐ జిల్లా రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## రుయ్యాడి గ్రామానికే ఆదర్శం

**... డా. అరుగుల శ్రీనివాస్**



**తలమడుగు,మార్చి08,సూర్య మేజర్ న్యూస్ :**
రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గురుకుల ఫలితాలను విడుదల చేయగా అందులో తలమడుగు మండలంలోని రుయ్యాడి గ్రామానికి చెందిన డా. అరుగుల శ్రీనివాస్ కు ఆ ఫలితాలలో డిగ్రీ లెక్చరర్ , జూనియర్ లెక్చరర్ ఉద్యోగం పొందినందుకుగాను తలమడుగు జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి ఆయన చిన్ననాటి



స్నేహితులు కలిసి శుక్రవారం గ్రామానికి విచ్చేసిన శ్రీనివాస్‌ను ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీనివాస్ గత కొన్ని రోజుల కిందనే డాక్టరేట్ పొంది ఎన్నో ప్రశంసలు అదుకున్నారు ఇప్పుడు ఉద్యోగం సాధించాడు మన గ్రామస్తుడు అయినందుకు సంతోషంగా ఉంది ఆయనను ఆదర్శంగా తీసుకొని గ్రామ యువకులు రానున్న కాలంలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి గ్రామానికి మంచి ఉన్నతమైన పేరును తీసుకురావాలని జడ్పిటిసి , గ్రామ పెద్దలు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోతారెడ్డి , డిఆర్డిఓ గంగన్న, సీఈవో శ్రీనివాస్, అశోక్, చైతన్య, లక్ష్మన్న, భూమన్న, రాజు,సతీష్, మురళి ,సాంబశివ్ ,ప్రవీణ్ రెడ్డి, వెంకటేష్ ,బాలాజీ ,దివాకర్ తదితరులున్నారు.

## శివపార్వతుల విగ్రహాల ఊరేగింపు



**సిరికొండ ,మార్చి 08, సూర్య మేజర్ న్యూస్**
సిరికొండ మండల కేంద్రములో శుక్రవారం శివపార్వతుల విగ్రహాల ఊరేగింపు నిర్వహించారు సిరికొండ శివరాత్రి మహోత్సవాలు శివాలయం లో శివలింగ భక్తి శ్రద్ధలతో వైభవంగా పూజలు కొండాపూర్ శివారులో గల పురాతన శివాలయం లో వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం చేశారు శివరాత్రి సందర్భంగా శివాలయంలో పూజలు సుంకిడి రాజరాజేశ్వరి దేవాలయం మహా శివరాత్రి మహోత్సవాలు భక్తి భావంతో భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

## కొండాపూర్ పురాతన శివాలయంలో ప్రత్యేక పూజలు

**సిరికొండ, మార్చి 08 ,సూర్య మేజర్ న్యూస్**
సిరికొండ మండలంలోని కొండాపూర్ శివారులో గల పురాతన శివాలయంలో శుక్రవారం అదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పుర్క బాపురావు కుటుంబ సమేతంగా శివాలయంలో శివలింగాన్నికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో రీమ్మ గ్రామ పటేల్ సిడం శంకర్, మల్లాపూర్ మాజీ సర్పంచ్ పుసం ఆనంద్ రావ్, తోడసం అర్జున్, పూర్క మాధవ్ రావ్, పుర్క శంభు, దుర్వ భూపత్ రావ్, తదితరులు పాల్గొన్నారు.

# కాక వెంకటస్వామి కాలనీ పేరుతో అక్రమ భూధందాలు చేసిన వారిని వదిలిపెట్టబోము

**- వారిని చట్టం ముందు నిలబెడతాం - మా తండ్రి పేరును బదనాం చేసే వారిని ఎవరినైనా ఉపేక్షించం**
**- బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి**



**బెల్లంపల్లి, మార్చి 8, సూర్య మేజర్ న్యూస్:**
ఇటీవల బెల్లంపల్లి పట్టణంలోని రడగంబాల బస్తీలో కాకా వెంకటస్వామి ఇందిరమ్మ కాలనీ పేరుతో కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూమి కబ్జా చేసి భూమి అమ్మకాలు చేస్తున్నారని తన దృష్టికి వచ్చిందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలిపారు. ఈ అక్రమ భూదందా చేసిన వారు తమ తండ్రి పేరు వినియోగించడం గర్హనీయమన్నారు. దేశంలో నీతివంతమైన రాజకీయ నేతగా పేరుగల మా తండ్రి కాక వెంకటస్వామి ఏనాడు అవినీతి, అక్రమాలకు పాల్పడలేదని నిస్వార్థంగా దేశ ప్రజల కోసం ప్రజాసేవ చేశారని వినోద్ వెంకటస్వామి స్పష్టం చేశారు. ఎలాంటి మచ్చలేని రాజకీయ నేత కాక పేరును ఎవరైనా అక్రమంగా ఉపయోగించినా ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అంతేకాకుండా బెల్లంపల్లి పట్టణంలో కన్నాల హైవే, పెద్దభూద ఇందిరమ్మ కాలనీలలో గల ప్రభుత్వ భూములు కొందరు కబ్జాలు చేస్తున్నారని పత్రికల్లో వస్తున్న కథనాలను కొలమానంగా తీసుకున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు భూకబ్జాలను నిరోధించేందుకు జిల్లా కలెక్టర్ సూచనలతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి నట్లు ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి తెలిపారు. బెల్లంపల్లిలో ఎక్కడ భూకబ్జా జరిగిన ఎసిపి, ఆర్డిఒ, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు అప్రమత్తంగా ఉండి భూకబ్జాలను నిరోధించాలని ఇందుకు తాను అధికారులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. హోదాను, ప్రోటోకాల్ ను విస్మరించి కొందరు వ్యక్తులు తప్పుడు ఆరోపణలు విమర్శలు చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఎవరైనా సాక్ష్యాధారులతో ముందుకు రావాలని ఎమ్మెల్యే సవాల్ చేశారు. సాక్ష్యాదారాలు లేకుండా తప్పుడు ఆరోపణలు, విమర్శలు చేస్తే వారిపై పరునష్టం దావా వేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బెల్లంపల్లి నియోజకవర్గంతో పాటు, బెల్లంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి తగు ప్రణాళికతో ముందుకు వెళుతున్నాము అన్నారు. ప్రజలు ఎవరైనా తనను నేరుగా కలువ వచ్చని ప్రజల సమస్యలు పరిష్కరించడమే తన ధ్యేయం అన్నారు. ఈ సమావేశంలో బెల్లంపల్లి ఎసిపి ఏ. రవికుమార్, ఆర్డీవో హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పరమేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**తలమడుగు,మార్చి08,సూర్య మేజర్ న్యూస్**
ఆ శివుడి ఆశీస్సులు మన నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కోరుకున్నారు. శివరాత్రి పండగను పురస్కరించుకొని తలమడుగు మండలంలోని చర్లపల్లి గ్రామంలో వెలసిన ఏకబిల్వం శివాలయాన్ని మరియు ఝరి గ్రామంలో గల పురాతన శివాలయంలో గల స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకటేష్, కేదారేశ్వర్ రెడ్డి, అబ్దుల్లా, ఎంపిటిసి చంటి, శ్రీనివాసరెడ్డి, రంజిత్ రెడ్డి, రమకాంత్, అభిరాం రెడ్డి, ప్రేమేందర్ ,వెంకన్న యాదవ్ , మాధవ్, ప్రవీణ్, అజయ్ మాజి సర్పంచులు నాయకులు కార్యకర్తలు భక్తులు ఉన్నారు.

## 215 మందికి వస్త్ర దానం చేసిన జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి

**- శివరాత్రి పండగను పురస్కరించుకొని గత 26 ఏళ్లుగా పేదలకు వస్త్ర దానం చేస్తున్న జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి**



**తలమడుగు,మార్చి08,సూర్య మేజర్ న్యూస్**
చిన్నప్పటి నుంచి పేదలకు సహాయం చేయడమే వృత్తిగా పెట్టుకుని ముందుకు కదులుతున్నానని జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి అన్నారు. తలమడుగు మండలంలోని రుయ్యడి గ్రామంలో గల శివాలయంలో మహాశివరాత్రి పండగను పురస్కరించుకొని 215 పేదలకు వస్త్ర దానం చేసి ఉదారతను చాటుకున్న జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి. ముందుగా పల్లకిని గ్రామ ప్రవీదులలో ఊరేగిస్తూ డబ్బు చప్పులు నడుమ జడ్పిటిసి మరియు గ్రామస్తులు నృత్యాలు చేస్తూ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరమే కాదు గత 26 సంవత్సరాలుగా పేదలకు వస్త్ర దానం చేస్తున్నానని వారికి సేవ చేయడమంటే నాకెంతో సంతోషంగా ఉంటుందని వాళ్ళ ఆశీస్సులు నాపై ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. మండల ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని రైతులంతా అధిక లాభాల బాట పట్టాలని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ గంగన్న, సీఈవో శ్రీనివాస్, కన్వీనర్ రాజేశ్వర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు అశోక్ నాయకులు ప్రకాష్ రావు ,వెంకన్న యాదవ్, ప్రవీణ్ రెడ్డి, సాంబశివ్,వెంకటేష్ దివాకర్, రాకేష్, రామన్న గ్రామస్తులు భక్తులు తదితరులు ఉన్నారు.



## ఘనంగా మహాశివరాత్రి వేడుకలు



**గుడిహత్నూర్,మార్చి08,మేజర్ సూర్య న్యూస్**
మహాశివరాత్రి వేడుకలను ప్రజలు మండల వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు శివరాత్రి పురస్కరించుకొని గుడిహత్నూర్ శివాలయాలలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శివలింగాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం గుడిహత్నూర్ మండల ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు ఉదయం నుంచి భక్తులతో కిటకిడలాడాయి తెల్లవారు జాము నుంచే ఆలయాల ఎదుట భక్తులు బారులు తీరి శివుని దర్శించుకున్నారు గుడిహత్నూర్ లోని ప్రాచీన శివాలయానికి భక్తులు వందల సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు మహా దేవుని దర్శించుకున్నారు భక్తులతో ఆలయ కిటకిటలాడింది ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రసాదం పంపించేశారు ఆయన వెంట ఇచ్చోడ మండల ఎంపీపీ ప్రీతం రెడ్డి నాయకులు రవి నాయక్ నీలకంటప్ప తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ పురాతన శివాలయంలో ప్రత్యేక పూజలు



**సిరికొండ మార్చి 8 సూర్య మేజర్ న్యూస్**
సిరికొండ మండలంలోని కొండాపూర్ శివారులో గల పురాతన శివాలయంలో శుక్రవారం అదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పుర్క బాపురావు కుటుంబ సమేతంగా శివాలయంలో శివలింగాన్ని కి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రీమ్మ గ్రామ పటేల్ సిడం శంకర్, మల్లాపూర్ మాజీ సర్పంచ్ పుసం ఆనంద్ రావ్, తోడసం అర్జున్, పూర్క మాధవ్ రావ్, పుర్క శంభు, దుర్వ భూపత్ రావ్, తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ ,మార్చ్ 08,సూర్య మేజర్ న్యూస్**
శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన బోత్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్. మండలంలోని నూతనంగా నిర్మించబడిన శివాలయములో మహాశివరాత్రి సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు ప్రజలందరికీ శివరాత్రి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు పూజలతోనే మనోవిల్లాసంగా ఉంటారని అన్నారు శివాలయానికి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



# ఆనాడు మహిళలు చేసిన పోరాటాలు, సాధించిన విజయాల గుర్తే అంతర్జాతీయ మహిళా దినోత్సవం





**శ్రీరాంపూర్, మార్చ్ 8, సూర్య మేజర్ న్యూస్:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐఎన్టి యుసి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం శ్రీరాంపూర్ ఏరియా స్టోర్ వర్క్ షాప్లో, శ్రీరాంపూర్ జిఎం ఆఫీస్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడమైనది. ఈ కార్యక్రమానికి ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావు, అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా సెక్రెటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగరేణిలో పని చేస్తున్న సీనియర్ మహిళ సోదరీమణులను శాలువాతో సన్మానించి స్వీట్స్ అందించడం జరిగింది. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న మహిళ సోదరీమణులను ఉద్దేశించి సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావు మాట్లాడుతూ,1909 ఫిబ్రవరి నెలలో గార్మెంట్ ఫ్యాక్టరీలో మహిళల పైన జరుగుతున్న వివక్షత, అణిచివేతలకు, శ్రమ దోపిడీకి అరాచకతత్వానికి వ్యతిరేకంగా ఆనాడు మహిళలు చేసిన పోరాటాలు సాధించిన విజయాల గుర్తుగా మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందన్నారు.నేటి సమాజంలో కుటుంబ బాధ్యతలను నిర్వహిస్తూనే అటెండర్ నుంచి మొదలుకొని దేశంలోనే అత్యున్నత బాధ్యత కలిగినటువంటి రాష్ట్రపతి పదవి వరకు,వార్డ్ మెంబర్ నుంచి మొదలుకొని దేశ పరిపాలనలో అత్యంత కీలకమైన ప్రధాన మంత్రి బాధ్యతల వరకు ముఖ్య భూమికను నిర్వహిస్తున్న నేటి మహిళలు ఉన్నంత స్థాయిలో నిలిచారు.అనేక సమస్యలను ఎదుర్కొంటూనే, ఆ సమస్యలు పరిష్కార దిశ గా అడుగులు వేస్తూ, ఆర్థికంగా అధిగమిస్తూ, అన్ని రంగాలలో రాణిస్తూ సింగరేణి సంస్థ అభివృద్ధిలో తనదైన శైలిలో క్రియాశీలక పాత్రను పోషిస్తున్న మహిళ మణులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.స్వాతంత్రం కోసం ఉద్యమంలో పాల్గొన్న మహిళలను,మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ,లాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని నేటి మధ్య తరగతి మహిళలు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా అన్ని రంగాలలో సాధికారిత సాధించాలని అన్ని రంగాలలో మరింత అద్భుతమైన విజయాలను సాధించాలని వారు కోరారు. పురుష శక్తికి తాము ఏమి తీసుకోపోమని, చెబుతుందని అంతటి శక్తి సామర్థ్యాలు స్త్రీలకు ఉంది అని అన్నారు. సమాజ నిర్మాణములో సగభాగమైన స్త్రీ సమానత్వమే మన సమాజ అభివృద్ధికి మూలమని వారు తెలియజేశారు.సింగరేణి సంస్థలో పనిచేస్తున్న మహిళలు అనేక మంది ఉన్నంత చదువులు చదువుకున్న వారు వున్నారు, వారి అర్హతలను బట్టి సంస్థలో అవకాశాలు కల్పించాలని ఐ ఎన్ టి యు సి గా యాజమాన్యానికి విజ్ఞప్తి చేస్తున్నాం, అని అలాగే మహిళలకు ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేయాలని యజమాన్యాన్ని కోరుతున్నాము అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఐ ఎన్ టి యు సి జాతీయ సభ్యులు సి హెచ్ భీమ్ రావు, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గరిగే స్వామీ, ఉపాధ్యక్షులు కలవేని శ్యామ్, మైనింగ్ స్టాప్ నాయకులు తిరుపతి రాజు, కేంద్ర నాయకులు ల్యాగలా శ్రీనివాస్, ఏరియా కార్యదర్శులు విజయ్ పాల్ రెడ్డి, ఏ సమ్మిరెడ్డి, సహాయ కార్యదర్శి సంతోష్, జిల్లా కార్యదర్శి భీమ్ రవి , జిల్లా ఉపాధ్యక్షులు జె నర్సింగ్, రమేష్, ఫిట్ సెక్రటరీ పెట్టం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కోసం వినతి పత్రం



**బెల్లంపల్లి, మార్చి 8,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు అహర్నిశలు కష్టపడిన తనకు బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాధ్యతను ఇవ్వాలని కోరుతూ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి కి గుమ్మడి నిఖిత-సురేష్ బెల్లంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగతి సత్తన్న ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగినది. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఈసారి ఎస్సీ మహిళకు కేటాయించడం జరిగినది కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు తాను తన కుటుంబం చేసిన సేవలను పోరాటాలను గుర్తించి మాల సామాజిక వర్గానికి చెందిన తనకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి అవకాశాలు ఇవ్వాలని ఎమ్మెల్యే వినోద్ ను కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుమ్మడి నర్సయ్య, వంగ రామన్న గౌడ్, అరిపెల్లి సురేష్, నక్క రాహుల్ పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తలిగి నలుగురు గాయాలు



**నేరడిగొండ ,మార్చ్0 8,సూర్య మేజర్ న్యూస్**

మహాశివరాత్రి పండుగ రోజు న నేరడిగొండ మండల కేంద్రంలోని కొత్తగా నిర్మించిన రాజరాజేశ్వర ఆలయం వద్ద సుడిగాలి రావడం వల్ల టెంట్ కర్ర గాలిలోకి ఎగిరి కరెంటు తీగలకు తగలడం వల్ల నలుగురు కి గాయాలు. గుడిసె వినోద్. డోకుర్ దేవేందర్.సురుసే బాబురావు. సురూసే సంబాజీలు ఉన్నారు.

## కమనీయం శివ పార్వతుల కళ్యాణం

**కడెం,మార్చి 8, సూర్య మేజర్ న్యూస్:**

కడెం మండలంలోని లింగాపూర్ గ్రామాల్లోని శివాలయంలో శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రోజున శివపార్వతుల కల్యాణం కన్నుల పండువగా సాగింది. శివాలయ మహామండపంలో పార్వతీ, పరమేశ్వరులను పట్టు వస్త్రాలు, బంగారు, ముత్యాలు, వజ్రాభరణాలు, వివిధ రకాల పూలమాలలతో దివ్యమనోహరంగా అలంకరించరు. వేదపండితులు నిర్ణయించిన సుముహూర్తంలో అమ్మవారి మెడలో పరమేశ్వరుడు మాంగల్యధారణ చేశారు. ఈ కార్యక్రమంలో లింగాపుర్ గ్రామము తో పాటు పలు గ్రామాల్లో నీ భక్తులు పాల్గొన్నారు. ఆలయంలో భక్తులకి ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఆలయ కమిటీ అధ్యక్షుడు బోదాసు చిన్న రాజన్న తో పాటు ఆలయ కమిటీ సభ్యులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. స్వామి రథోత్సావ కార్యక్రమం కన్నుల పండువగా సాగింది . అనంతరం శుక్రవారం సాయంత్రం స్వామి వారి పల్లకి సేవ



కార్యక్రమం నిర్వహించారు.ఇందులో గ్రామ మహిళలు మంగళ హారతులతో పాల్గొనడం తో పాటు గ్రామం అంత శివ నామ స్మరణతో మారు మ్రోగింది. రాత్రి ఆలయ కమిటీ అధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. వేరు వేరుగా జరిగిన కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, భక్తులు , తదితరులు పాల్గొన్నారు.

## శివాలయలలో పూజలు చేసిన ఎమ్మెల్యే

**ఖానాపూర్,మార్చి08, సూర్య మేజర్ న్యూస్:**

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. దస్తురాబాద్ మండలంలోని మున్యాల్ గోండుగూడా గ్రామంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ దంపతులు శివుడితో పాటు కులదేవతలకు మరియు శ్రీ రామలింగేశ్వర స్వామికీ ప్రత్యేక పూజలు చేశారు.యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని శివరాత్రి సందర్భంగా నాగ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ను మరియు కబడ్డీ టోర్నమెంట్ను ప్రారంభించి క్రీడాకారులను ప్రోత్సహించారు.అనంతరం ఎమ్మెల్యే దంపతులను నాగు స్వామి శాలువాలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అదే విధంగా మహా శివరాత్రి సందర్భంగా ఖానాపూర్ మండలంలోని దిల్వార్ పూర్ గ్రామంలోని శివాలయంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.



# కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**- విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళ పోలీస్ అధికారులు , సిబ్బందికి బెస్ట్ ఉమెన్ ఎంప్లాయ్ అవార్డ్స్ అందించి, ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ**

**- ప్రపంచానికి వెలుగు మహిళ**

**- జిల్లా ఎస్పీ కే.సురేష్ కుమార్**



**ఆసిఫాబాద్ ప్రతినిధి 8 మార్చ్ సూర్య మేజర్ న్యూస్**

అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్ మహిళ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదటగా ఎస్పి మహిళ పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎక్కడ మహిళలు పూజించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని అన్నారు. మహిళలకు ఓర్పు, సహనం ఎక్కువ. ప్రపంచానికి వెలుగు చూపేది మహిళ అని అన్నారు. పురుషులతో పోటీపడుతూ ఉద్యోగ అవకాశాల్లో, విధుల్లో వారితో సమానంగా మహిళలు పని చేయడం గొప్ప విషయం అని తెలిపారు. పురుషుల కన్నా మహిళకే పట్టుదల ఎక్కువ అని, కృషితో ఉద్యోగాలలో , ఇతర రంగాల్లో పురుషులతో పోటీ పడుతున్నారని పేర్కొన్నారు. ఉన్నతంగా ఆలోచించిన మహిళ తన కుటుంబాన్ని ఉన్నత స్థాయికి చేర్చే సత్తా ఉందని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళ పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి బెస్ట్ ఉమెన్ ఎంప్లాయ్ అవార్డ్స్ అందించి, శాలువ లతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డిఎస్పీ సదయ్య, ఆసిఫాబాద్ సి.ఐ సతీష్, ఆర్.ఐ అడ్మిన్ పెద్దన్న, ఎస్.ఐ లు సోనియా,తేజస్విని, మహిళ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వెల వెల పోతున్న కుంటాల

## సోమేశ్వర ఆలయం

**- భక్తుల నుండి టికెట్ రూపంలో వసూళ్లు చేస్తున్న ఫారెస్ట్ అధికారులు**



**నేరడిగొండ,మార్చ్ 08,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కుంటాల జలపాతం సోమేశ్వర ఆలయం రాష్ట్రంలోనే పేరుగాంచినవి ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన జలపాతం, చుట్టూ పచ్చని చెట్లు, పక్షుల చప్పుళ్ళు ,వయ్యారంగా సుడులు తిరుగుతూ పారుతున్న జలధారలు, ఈ బండరాళ్ల గుహలో ఏర్పడిన



సోమేశ్వర ఆలయం. ఈ ఆలయంలో ఉన్న శివపార్వతులు సంవత్సరంలో జరిగే మహాశివరాత్రి సందర్భంగా భక్తులు ఉపవాసాలు జాగారాలు చేస్తూ పూజలు నిర్వహిస్తారు. ఈ పండుగను భక్తులు సోమేశ్వర ఆలయం వద్ద రాత్రి వేళలో భజన కీర్తనలతో తెల్లవారు జాగారం చేస్తారు. పూర్వము నైజాం కాలంలో 1935లో ఇక్కడ భక్తుల సౌకర్యం కొరకు విశ్రాంతి భవనంఏర్పాటు చేశారు. ముందు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఆధీనంలో కుంటాల జలపాతం సోమేశ్వర ఆలయం ఉండేది. ఒకప్పుడు రోడ్డు సౌకర్యం లేకున్నా శివరాత్రి రాగానే భక్తులు అధికంగా వచ్చేవారు, కానీ ఇప్పుడు రోడ్డు సౌకర్యం ఉన్న ఆర్టీసీ బస్సులు నడపడం లేదు .శివరాత్రి సందర్భంగా ఆలయంలో పూజలు చేయడానికి వెళ్లే భక్తుల నుండి ఫారెస్ట్ అధికారులు ఒక్కరి నుండి 30 రూపాయల ఫీజు వసూలు చేస్తున్నట్టు భక్తులు అన్నారు. ఈ వసూళ్ల రూపంలో లక్షలు వసూళ్లు అవుతాయని భక్తులకు ఇబ్బంది కలుగుతుందని వాపోయారు. గతంలో వసూలు చేసిన డబ్బులు రెండు కోట్ల వరకు ఉండవచ్చని ప్రజలు అంటున్నారు. ఇకనైనా ఫారెస్ట్ అధికారుల నుండి కుంటాల జలపాతాన్ని టూరిజంలో కలపాలని, భక్తులు రోజు వచ్చే పర్యాటకులు కోరుతున్నారు. ప్రజలకు ఈ వసూళ్ల ఇబ్బంది ఉండదని అంటున్నారు .ఇకనైనా ఈ ప్రభుత్వం ఆలోచించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు.

గట్టు నారాయణ. బిజెపి. ఓబీసీ అధ్యక్షులు. కుంటాల జలపాతం వద్ద ఫారెస్ట్ అధికారులు వసూలు చేస్తున్నారు వసూళ్లను నిలిపివేయాలన ప్రజలకు చూడాలని అన్నారు.

# మాటేగాం ఉమామహేశ్వర ఆలయంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**భైంసా,మార్చ్ 08,సూర్య మేజర్ న్యూస్**



భైంసా మండలం మాటేగాం గ్రామంలోని ఉమామహేశ్వర ఆలయంలో మహా శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా ఆలయ వేద పండితులు ఉమామహేశ్వరునికి హారతి,నైవేద్యాన్ని సమర్పించి భక్తులకు తీర్థప్రసాదలను అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి భైంసా మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు బి.రాజేశ్వర్ రావు పటేల్,కొరడి గణపతి దేవాదాయ శాఖ కార్యదర్శి తోడిశెట్టి వెంకటేష్,ఆలయ వేద పండితులు మహదేవ్,గ్రామస్తులు మామూళ్ల గణపతి,వడ్ల నరసయ్య,సూర్యవంశి సాయినాథ్,ప్రభుత్వ హిందీ ఉపాధ్యాయులు హొన్నండ్లు,తదితరులు పాల్గొన్నారు.

# ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**భైంసా,మార్చ్ 08,సూర్య మేజర్ న్యూస్**



భైంసా పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాలలో ఇంపాక్ట్ ఫౌండేషన్,జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం పై శిక్షణను అందించారు.ఈ కార్యక్రమంలో స్పీకర్ వాడేకర్ లక్ష్మణ్,గాయకుడు తోట లక్ష్మణ్,మోటివేషన్ స్పీకర్ విజయ,ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన జిల్లా ఎస్పీ

**వాంకిడి, మార్చ్ 8,సూర్య మేజర్ న్యూస్:**



మహ శివరాత్రి సందర్భంగా ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కె.సురేష్ కుమార్ శుక్రవారం వాంకిడి మండల కేంద్రంలోని శివాలయంలో పరమశివున్ని దర్శించుకుని,ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులందరికీ అయన మహ శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. భగవంతుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకుంటూ నందీశ్వరునికి అభిషేకం చేయడం జరిగిందని తెలిపారు. ఆయనతో పాటు ఆసిఫాబాద్ డిఎస్పీ సదయ్య శివున్ని దర్శించుకున్నారు.అనంతరం ఆలయ కమిటి సభ్యులు జిల్లా ఎస్పీని శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాంకిడి సీఐ శ్రీనివాస్, ఎస్ఐ సాగర్ పాల్గొన్నారు.

## జాతరకు పోటెత్తిన భక్త జనం

**వాంకిడి, మార్చి 8,సూర్య మేజర్ న్యూస్,**



మహ శివరాత్రి పర్వదినాన్ని పురష్కరించుని మండల కేంద్రంలోని శివకేశవాలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయంలో ఉదయం 5 గంటల నుంచే భక్తుల సందడి మొదలైంది. జిల్లా నుంచి కాకుండా మహారాష్ట్ర నుంచి భక్తులు భారీగా తరలి వచ్చారు. దీంతో చిక్లీ వాగు తీరంలో ఏర్పాటు చేసిన జాతర జనాలతో కిక్కిరిసిపోయింది. ఆలయంలో వివిధ సంఘాల ఆధ్వర్యంలో పండ్లు ఫలాలు, మజ్జి తదితర అల్పాహారాలు భక్తులకు పంపిణీ చేశారు.సాయంత్రం ఉత్సవ విగ్రహాలతో జాతరలో రథోత్సవం నిర్వహించారు. పోలీసులు భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా భద్రం చర్యలు తీసుకున్నారు.

# బెల్లంపల్లి బుగ్గ రాజన్న క్షేత్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల సేవలు

**- భక్తులకు వివిధ సహాయ, సహకారాలు అందించిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు - అభినందించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్, సిఐ, ఎస్ఐ, అధికార బృందం - హర్షం వ్యక్తం చేసిన ప్రిన్సిపల్ డాక్టర్ టి ఎస్ ప్రవీణ్ కుమార్**

**బెల్లంపల్లి, మార్చి 8, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం బెల్లంపల్లి మండలంలోని కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోగల బుగ్గ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో సేవలు అందించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 కోఆర్డినేటర్ డాక్టర్ కాంపల్లి శంకర్, యూనిట్ 2 కోఆర్డినేటర్ ఎంఏ రేష్మా ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం కళాశాలకు చెందిన 45 మంది విద్యార్థులు ప్రత్యేక వాహనంలో బుగ్గ క్షేత్రానికి తరలివెళ్లారని



పేర్కొన్నారు. అక్కడ భక్తులకు అసౌకర్యం కలగకుండా వివిధ సహాయ సహకారాలు ఈ 45 మంది విద్యార్థులు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు ఆధ్వర్యంలో సేవలు అందించారు.విద్యార్థులను



అభినందించిన ఎమ్మెల్యే, పోలీసులు, అధికారులు బుగ్గ రాజన్న క్షేత్రంలో భక్తులకు సహాయ సహకారాలు అందించిన బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను మరియు కోఆర్డినేటర్లను, ప్రిన్సిపాల్ ను ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి అభినందించారు. ఆలయంలో ప్రత్యేక పూజల నిమిత్తం వచ్చిన ఎమ్మెల్యే ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి సేవా దృక్పథాన్ని కీర్తించారు. సిఐ, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది ఇతర అధికార బృందం కూడా విద్యార్థులను అభినందించారు. నేడు కూడా విద్యార్థుల సేవలు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అమూల్యమైన సమయాన్ని వెచ్చించి బుగ్గ రాజన్న క్షేత్రంలో భక్తులకు సేవలు అందించిన వాలంటీర్లను అభినందించారు. మహాశివరాత్రి సందర్భంగా మొదటి రోజు 45 మంది విద్యార్థులు సేవలు అందించగా.. రెండవ రోజు అయిన శనివారం కూడా విద్యార్థులు వెళ్లి భక్తులకు సేవలు అందించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ టీ ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## దేశ భవిష్యత్తు మహిళలపై ఆధారపడి ఉంది



**శ్రీరాంపూర్, మార్చ్ 8, సూర్య మేజర్ న్యూస్:**

ప్రపంచ జనాభాలో సగభాగమైన మహిళలు రేపటి ప్రపంచం మహిళలదే అంటూ, దేశ భవిష్యత్తు అంత మహిళలపై ఆధారపడి ఉంది అని జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి అంతర్జాతీయ మహిళా



దినోత్సవం సందర్భంగా ఆర్ కే 8 డిస్పెన్సరీలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అన్నారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ ప్రపంచ జనాభాలో సగభాగమైన మహిళలు అన్ని రంగాలలో తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శిస్తున్నారని, దేశ అత్యున్నత స్థానంలో కూడా మహిళలు ఉండడం సంతోషించదగిన విషయమని మహిళలు,ఆర్మీ, పోలీస్, నౌకాదళం వంటి రంగాలలో తమ ప్రతిభ పాటలను ప్రదర్శించి, దేశ రక్షణలో భాగస్వాములు అవుతున్నారని అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత సింగరేణి సంస్థలో కూడా మహిళలు అత్యధికంగా ఉద్యోగాలను పొంది తమకు నిర్దేశించిన పనులను విజయవంతంగా నిర్వర్తిస్తున్నారని, రాబోవు రోజులలో కూడా భూగర్భంలో వెళ్లి మహిళలు పురుషులతో సమానంగా తమ వృత్తి బాధ్యతలను నిర్వర్తించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం జనరల్ మేనేజర్ కేక్ కట్ చేయడం, మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ క్రీడాంశాలలో గెలుపొందిన మహిళలకు బహుమతుల ప్రధానోత్సవం, నస్పూర్, శ్రీరాంపూర్ ల డిస్పెన్సరీల నుండి ఉత్తమ ఉద్యోగిల సన్మానము, ప్రతి నెల ఒక ఉత్తమ ఉద్యోగులకు ప్రశంస పత్రాలు జనరల్ మేనేజర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా , అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు కే వెంకటేశ్వర రెడ్డి, అధికారుల సంఘం కేంద్ర నాయకులు ఏవీ రెడ్డి, ఎస్ఓ టు జిఎం వి.పురుషోత్తమ రెడ్డి , ఏ జిమ్ ఫైనాన్స్ మురళీధర్ , డిజిఎం పర్సనల్ పి అరవింద రావు, డి వై సిఎంఓ డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్ మురళీధర్, డాక్టర్ వేదవ్యాసు, డాక్టర్ లోకనాథ్ రెడ్డి, ఇతర ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తండాల అభివృద్ధియే ధ్యేయం - ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



**ముధోల్,08మార్చ్,సూర్య, మేజర్ న్యూస్**

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ మండలంలోని ఉన్న గిరిజన తండాల అభివృద్ధియే ధ్యేయమని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. శుక్రవారం మండలంలోని తరోడ తండాలో రూ. కోటి4లక్షల నిధులతో బీటీ రోడ్డు నిర్మాణం పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత కొన్ని ఏళ్ల తరబడి తండాలు అభివృద్ధికి ఏమాత్రం నోచు కోలేదన్నారు.తండా నుండి ప్రతిరోజు రాకపోకలు చేయడానికి రహదారి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తన దృష్టికి తీసుకురావడంతో ఈ నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.బీటీ రోడ్డు నిర్మాణంలో నాణ్యతలో రాజీ పడకుండా పనులను సక్రమక్రమంగా నిర్వహించాలని ఆర్అండ్ బీ అధికారులకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యేను తండా పెద్దలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ ఆయేషా అఫ్రోజ్ ఖాన్, ఎంపీటీసీ గంగాధర్, పిఏసిఎస్ డైరెక్టర్ సురేందర్ రెడ్డి, మాజీ జెడ్పి టీసీలు రమేష్, లక్ష్మీ నర్సాగౌడ్,మా జీ సర్పంచ్ లు శ్వేత రవికిరణ్ గౌడ్ ఆరిపొద్దీన్,బీజేపీ మండల అధ్యక్షులు కోరి పోతన్న, మండల ఇంచార్జ్ తాటివార్ రమేష్ ,నాయకులు ధర్మపురి శ్రీనివాస్,సపటోళ్ల పోతన్న, బండారి రాము,గంగాధరోల్ల భూషన్తో పాటు తదితరులున్నారు.



## శ్రీ పశుపతినాథ్ ఆలయానికి మహాశివరాత్రి శోభ



**ముధోల్,08మార్చ్,సూర్య, మేజర్ న్యూస్**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్క రించుకుని మండల కేంద్రమైన ముధో ల్ లోని శ్రీ పశుపతి నాథ్ ఆలయ ప్రాం గణం శివనా మస్మరణతో శుక్రవారం మార్మో గింది.వేకువజామున ఆలయ మహారాజ్ ప్రణీత్ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛరణాల మధ్య శివలింగానికి పంచామృతాలతో అభిషేకాన్ని చేపట్టి బిల్వార్చ న చేశారు.దీంతో శివరాత్రి పండుగ సందర్భంగా భక్తులు ఉపవా స దీక్షలను చేపట్టి పవిత్ర శివలింగానికి దర్శనానికి అధిక సంఖ్యలో తరలివ చ్చి మొక్కులను తీర్చుకున్నారు.అదే విధంగా స్థానిక జటా శంకరాలయం, మండలంలోని ఆయా గ్రామాల్లో హర హర మహాదేవ శంభో శంకర అంటూ శివాలయా ల్లో భక్తులు ప్రత్యేక పూజ లను చేశారు.దీంతో భక్తులు శుక్రవా రం ఉపవాస దీక్షలను చేపట్టి రాత్రి జా గరణ చేసి శనివారం ఉపవాసలను విరమించను. న్నారు. వీడీసి ఆధ్వ ర్యంలో ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా అ న్ని ఏర్పాట్లను చేసినట్లు వీడీసీ అధ్య క్షులు నారాయణ, కోశాధికారి సాయినాథ్ తెలిపారు.

### కాశీ విశ్వనాథ్ ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు

**కుబీర్,మార్చ్ 08,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండలం పల్సి గ్రామంలోని కాశీ విశ్వనాథ్ ఆలయంలో మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా భక్తులు భారీ ఎత్తున వచ్చి కాశి విశ్వనాథున్ని దర్శించుకున్నారు. అంతేకాకుండా ఆలయ కమిటీ సభ్యులు ఆలయ ప్రాంగణంలో భజన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొట్టే హన్మండ్లు,వీడిసి అధ్యక్షుడు నిమ్మ లక్ష్మణ్,కుబీర్ మండల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ డాక్టర్ రాజన్న,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే రాక

**ముధోల్,08మార్చ్,సూర్య, మేజర్ న్యూస్**



మండల కేంద్రమైన ముధోల్లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమా నికి ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామా రావు పటేల్ రానున్నట్లు బీజేపీ మండ ల అధ్యక్షులు కోరిపోతన్న శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 11:30 నిమిషాలకు చెక్కుల ను ఎమ్మెల్యే చేతులను పంపిణీ చేయ డం జరుగుతుందన్నారు. ఈ కార్యక్ర మానికి మండల సర్పంచులు,ఎంపీటీ సీలు,బీజేపీ నాయకులు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు

### - బూరుగుపల్లిలో శివాలయాన్ని దర్శించుకున్న నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు

**నిర్మల్ మార్చి 8, సూర్య మేజర్ న్యూస్**

నమ్మకం ఉంచి భక్తి మార్గంతో నడవాలని నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు అన్నారు. నిర్మల్ నియోజకవర్గం మామడ



మండల కేంద్రం బూరుగుపల్లిలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురిష్కరించుకొని శుక్రవారం ఉదయం డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తి మార్గం ఉత్తమమైనదని ,ఆ మార్గంతో ఆత్మ విశ్వాసం ,క్రమ శిక్షణ ,పెరుగుతుందని శ్రీహరి రావు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శ్రీహరి రావుకి తీర్థ ప్రసాదాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సోమ భీమ్ రెడ్డి ,మామడ మాజీ సర్పంచ్ బాపయ్య ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**నిర్మల్ మార్చి 8, సూర్య మేజర్ న్యూస్**

మహాశివరాత్రి వేడుకలను నిర్మల్ పట్టణంలోని వెంకటాపూర్ కాలనీలో ఉన్న మహాదేవపురం మందిరంలో ఆలయ కమిటీ



సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి అభిషేకం, హారతి, అర్చన వంటి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు చర్యలు చేపట్టారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి పురుషులతో సమానంగా గౌరవించబడాలి

**ఖానాపూర్ రూరల్ మార్చ్ 8 సూర్య మేజర్ న్యూస్**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా హాజరైఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ మాట్లాడుతూ స్త్రీలను గౌరవించడం మన భారతీయ సంస్కృతి సంప్రదాయం అన్నారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర ప్రదానం, రాజకీయ రంగంలో సైతం మంత్రి సితక్క సాధారణ మహిళ నుండి తెలంగాణ రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టారని, అందుకే 6 గ్యారంటీల్లో భాగంగా మహిళలకు అండగా500 గ్యాస్, 2500 గృహిణిలకు చేయూత, మహిళలకు ఉచిత ప్రయాణం లాంటి అనేక పథకాలను మహిళా సాధికారతలో భాగంగ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే రేఖ శ్యామ్ నాయక్ , ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దయనంద్, మున్సిపల్ వైస్ చైర్మన్ కావలి సంతోష్ కాంగ్రెస్ మండల జనరల్ సెక్రెటరీ షబ్బీర్ పాషా, పార్టీ పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, సీనియర్ నాయకులు అమనుల్లా ఖాన్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ మండల అధ్యక్షులు సలీం ఖాన్, పార్టీ మైనార్టీ పట్టణ అధ్యక్షులు షౌకత్ పాషా, నాయకులు తోట సత్యం, కడర్ల గంగ నర్సయ్య, లక్ష్మీ పతి గౌడ్, మిర్జా బేగ్, శేషాద్రి, శారు, శ్రీను, సీనియర్ నాయకులు జహీర్ భాయ్ పాల్గొన్నారు

## రుద్రభట్ల నారాయణరావు జ్ఞాపకార్థం భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేసిన ఆర్ సంతోష్ కుమార్

**వేమనపల్లి సూర్య మేజర్ న్యూస్**



రుద్రపట్ల నారాయణరావు జ్ఞాపకార్థం ప్రాణహిత నది మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని స్నానాలకు వచ్చిపోయే భక్తులకు అల్పాహారం తన సోదరుడు మాజీ జెడ్పిటిసి ఆర్ సంతోష్ కుమార్ స్వర్ణలత ప్రజా సేవలో ముందుండి ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రతి శివరాత్రి శుభ సందర్భాలలోను తమ వంతుగా భక్తులకు ఆసరాగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమహాశివరాత్రిలి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని ప్రజలకు ఎలాంటి కష్టనష్టాలు తావ్వివ్వకుండా చూడాలని ప్రాణహిత నదిలో మహా శివుడికి పూజలు నిర్వహించారు. అని అన్నారు. ఈ కార్యక్రమంలో:సయ్యద్ సాబీర్ అలీ వేమనపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ సర్పంచులు, మాజీ ఉప సర్పంచులు, మాజీ వార్డ్ మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మహిమ గల పుణ్యక్షేత్రం బుగ్గలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**బెల్లంపల్లి టౌన్, మార్చి 8 సూర్య మేజర్ న్యూస్**

మహాశివరాత్రి పురస్కరించుకొని బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామంలో కొలువైన శ్రీ బుగ్గ రాజేశ్వర స్వామి ఆలయాన్ని ఎమ్మెల్యే గడ్డం వినోద్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయంలోని శివలింగానికి పంచామృత అభిషేకాలు నిర్వహించి, ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయాన్ని అభివృద్ధి పరిచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. కాకతీయ కాలంలో నిర్మించిన బుగ్గాలయం అని, మహిమ గల పుణ్యక త్రిముఖ గుట్టల నడుమ స్వయం భూలింగం8వందలసంవత్సరాల చరిత్ర కలిగిన ఆలయం కాకతీయుల కాలంలో నిర్మించిన బుగ్గ ఆలయం, స్వయంభూగా వెలిసి నిత్యం పవిత్ర గంగధారతో నిత్య జలా భిషేకంతో ఘనమైన పూజలు అందుకుంటున్న బుగ్గ రాజ రాజేశ్వరుడు. మహిమాన్వితుడని శివ భక్తులు ప్రతీరోజు ప్రత్యేక పూజలతో పునీతులవుతున్నారు, అనడంలో అతిశయోక్తి లేదు. అని ఎన్నో వందల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ పుణ్య క్షేత్రం బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామ పంచాయతీ శివారులోని దట్టమైన అటవీ ప్రాంతంలో త్రిముఖగుట్టల నడుమ నెలకొంది. ఈ బుగ్గ రాజేశ్వరస్వామి శివలింగంపై కొండల అంతర్భాగం నుండి వచ్చే జలధారతో ఆ శివయ్య సహజాభిషేక స్వరూపుడై నిత్యం భక్తులకు దర్శనమిస్తున్నాడు. ప్రతి సంవత్సరం మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని 3రోజులపాటు ఇక్కడ మహాజాతర జరుగుతుంది. అదేవిదంగా ప్రతీ సోమ,శు క్రవారాలు,ఇతర పండుగలు, ప్రత్యేక రోజుల్లో కూడా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు, అని ఎమ్మెల్యే అన్నారు. అందుకే ఈ ప్రదేశాన్ని పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దుటకు నేను అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రచార కమిటీ నాతరి స్వామి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అంతా శివ నామ స్మరణే



**మంచిర్యాల రూరల్, మార్చి 8, సూర్య మేజర్ న్యూస్.**

మంచిర్యాల జిల్లా కేంద్రంలో మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి, ఉదయం బ్రహ్మ ముహూర్తంలో మొదలైన శివారాధన, శివాభిషేకాలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి . పట్టణంలోని అన్ని పరమేశ్వర ఆలయాలలో పార్వతి పరమేశ్వరుల కల్యాణ మహోత్సవ వేడుకలు మిన్నంటాయి , మొదటిసారిగా స్థానిక రెడ్డి కాలనీలోని సత్యసాయి బాబా మందిరంలో సత్య సాయి సేవ సమితి వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కల్యాణ మహోత్సవానికి కాలని వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విశ్వనాథ ఆలయానికి పట్టణానికి చెందిన ప్రముఖుల తాకిడి కనపడింది.

## వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవం



**మందమర్రి టౌన్, మార్చి 8, సూర్య మేజర్ న్యూస్.**

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, గోవిందమాంబల కళ్యాణ మహోత్సవం అశేష భక్తజనుల సమక్షంలో ఆధ్యాత్మిక శోభ నడుమ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి స్వామివారి తరుపున ఆకునూరి లక్ష్మీనారాయణ, వీరలక్ష్మి దంపతులు, అమ్మవారి తరుపున బోగోజు సత్యనారాయణ, లీలావతి దంపతులు, బోగోజు రవీంద్ర చారి, దీపిక దంపతులు కల్యాణ తంతులో పాల్గొన్నారు. ఆలయ పూజారులు భీమోజు రమణాచార్యులు, భీమోజు కుశకుమార్, విజయగిరి సిద్ధార్ధ శర్మలు మేల తాళాలు, వేద మంత్రోచ్ఛరణలతో శాస్త్రోక్తంగా స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు రేవెళ్లి రాజయ్య, పూసాల శ్రీనివాస్, కటుకోజ్వల వేణు, ముత్తోజు రాజు, వలబోజు రాజయ్య, కాగితాల చంద్రమౌళి, కస్తూరి నరసింహా చారి, గొల్లపల్లి బ్రహ్మాచారి, కస్తూరి శ్రీనాథ్, వలబోజు బ్రహ్మాచారి, మొగులోజు సాయి, ఏదులాపురం రమేష్, సల్లోజు రాజు, వలబోజు రాజకిషోర్, పూసాల రాజేందర్, వేమునూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

**రామకృష్ణాపూర్, మార్చి 08, సూర్య మేజర్ న్యూస్.**

మహాశివరాత్రి పండుగ సంధర్భంగా భక్తులు ఆ శివ పరమత్మునికి ఉపవాసం ఉండి దర్శన నిమిత్తం చెన్నూర్ నియోజకవర్గం రామకృష్ణపూర్ పట్టణంలోని అంగడి బజార్ ఏరియా లో గల శివాలయం లో కి వచ్చిన భక్తులకు బాల్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు దబ్బెటి సంతోష్ మజ్జిగ ప్యాకెట్లను పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరుణాకర్, రావుల సంతోష్, శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంత్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.